ప్రజాశక్తి

శనివారం 23 ఆగస్టు 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పల్నాడులో సాగు మందగమనం

40 శాతం విస్తీర్ణంలోనే పైర్లు



నరసరావుపేట మండలంలో సిద్ధమవుతున్న నారుమడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చెంతనే నాగార్జున సాగర్ పరవళ్లు తొక్కుతున్నా, కాల్వలకు నీరు వస్తున్నా పల్నాడు జిల్లాలో వ్యవసాయం ఈ ఏడాది ముందుకు సాగడం లేదు. ఖరీఫ్ సీజన్ మరో వారం రోజుల్లో ముగుస్తుండగా ఇప్పటి వరకు 50 శాతం విస్తీర్ణంలో కూడా పైర్లు వేయలేదు. తాజాగా అంచనాల ప్రకారం జిల్లాలో 4.58 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగుతుందని అంచనా ఉండగా ఇప్పటి వరకు 1.53 లక్షల ఎకరాల్లోనే వివిధ రకాల పంటలను వేశారు. 97 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని ఆశించగా ఇప్పటి వరకు కేవలం 16 వేల ఎకరాల్లోనే వరి నాట్లు వేశారని అధికార వర్గాలు తెలిపాయి. 2.30 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని అంచనాలు ఉండగా ఇప్పటి వరకు కేవలం 1.26 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. 55 వేల ఎకరాల్లో మినుము, పెసలు ఇతర అపరాలు సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 8,500 ఎకరాల్లోనే వేశారు. ఇందులో కందులు 50 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా ఉండగా 7500 ఎకరాల్లో సాగు చేశారు. మరో 3 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారని అధికార వర్గాలు తెలిపాయి. ఉద్యాన పంటలకు సంబంధించి 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు కేవలం 20 వేల ఎకరాల్లోనే సాగు చేసినట్టు తెలిసింది.

మొత్తంగా ఖరీఫ్ సీజన్ చివరి దశకు చేరుతున్నా పల్నాడు జిల్లాలో వ్యవసాయ పనులు ఆశించినంత వేగంగా ముందుకు కదలడం లేదు. కనీసం రెండు లక్షల ఎకరాల్లో ఎటువంటి పంటలు వేయని పరిస్థితి ఉత్పన్నం అవుతుందని అంచనా వేస్తున్నారు. పత్తి సాగుకు సమయం దాదాపుగా ముగిసినట్టేనని అధికారులు చెబుతున్నారు. వరి సాగుకు కొద్ది రోజులు అవకాశం ఉన్నా రబీలో వరికి అనుమతి లేదని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఈనేపథ్యంలో వరి సాగు మరో వారం రోజుల్లో ఎంత వరకు పూర్తవుతుందో వేచిచూడాల్సిందే. అలాగే గుంటూరు జిల్లాలో 2.25 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.68 లక్షల ఎకరాల్లోనే పంటలను సాగు చేశారు. ప్రధానంగా 1.54 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు 1.25 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. సాగు చేసిన ఈ విస్తీర్ణంలో ఇటీవల కురిసిన అధిక వర్షాలకు 70 వేల ఎకరాల్లో వరి పైర్లు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వెదపద్ధతిలో సాగు చేసిన ఈ పైరు దెబ్బతినడంతో మళ్లీ పంట వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాట్లు వేసేందుకు సమయం లేదని అవకాశం ఉంటే మళ్లీ వెదపద్ధతిలోసాగు చేయాల్సి ఉంటుందని లేదా వేరే సాగు చేయాల్సి ఉంటుందని రైతులు చెబుతున్నారు. 55 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 36 వేల ఎకరాల్లోనే వేశారు. మరో 7 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారు. ఉద్యాన పంటల్లో భాగంగా ఐదు వేల ఎకరాల్లో పసుపు, మరో ఐదు వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. మొత్తంగా ఈ ఏడాది పత్తి, మిర్చి సాగు కూడా మందగమనంగానే ఉంది. పత్తి సాగుకు గడువు పూర్తయినట్టేనని చెబుతున్నారు.

మెగా డిఎస్సీ మెరిట్ జాబితాలు విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

మెగా డిఎస్సీకి సంబంధించి పిజిటి, టిజిటి, ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్టులకు సంబంధించి అన్నిరకాల మెరిట్ జాబితాలను శుక్రవారం రాత్రి విద్యాశాఖ విడుదల చేసింది. విద్యాశాఖ అధికారుల ప్రకటనతో ఉదయం నుండి అభ్యర్థులు ఎదురు చూస్తుండగా రాత్రి 10 గంటల తర్వాత వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. మొదటగా పిజిటి జాబితానే విడుదల చేశారు. తర్వాత మిగిలిన విభాగాల పోస్టుల మెరిట్ జాబితాను విడుదల చేశారు.

వారం రోజులుగా ఒక్క బస్తా డిఏపీ లేదు!

ప్రజాశక్తి - దుగ్గిరాల



దుగ్గిరాలలో యూరియాను తీసుకెళుతున్న రైతులు

అన్ని రకాల ఎరువులనూ సిద్ధంగా ఉంచామంటూ అధికారులు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం వేరుగా ఉంది. వానల అనంతరం బయటపడ్డ వరి పైరు ఎదుగుదలకు అవసరమైన ఎరువుల్లో ప్రధానమైన డీఏపీ అందుబాటులో లేదు. దీంతో చేసేది లేక ప్రత్యామ్నాయంగా 20:20 ఎరువును కొంటున్నామని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే 20:20 అంత నాణ్యమైనది కాదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎరువుల కోసం మండలంలోని రెండు సహకార సొసైటీల వద్ద మండలంలోని రైతులతోపాటు ఇతర ప్రాంతాల రైతులూ బారులుదీరుతున్నారు. ఒక సొసైటీలో ఆధార్ కార్డు ఆధారంగా రెండు బస్తాలు యూరియాను ఇస్తుండగా, యార్డులోని సొసైటీలో అవసరం మేరకు యూరియా సూపర్ ఫాస్పేట్ 20:20 ఇస్తున్నారు. కొద్ది రోజుల కిందట కొంతవరకు డిఏపి దొరికినా వారం నుండి అసలు ఒక్క బస్తాకూడా అందుబాటులో లేదని రైతులు చెబుతున్నారు.



సాగర్ 26 గేట్ల ద్వారా నీటి విడుదల

583.50 అడుగుల వద్ద జలాశయం నీటి మట్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. శుక్రవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయం నుండి 4,31,678 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వస్తుండగా సాగర్ 26 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 3,54,718 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 583.50 అడుగులవద్ద ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 293.1090 టీఎంసీల నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 32,155 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 9019 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 6401 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 2400 క్యూసెక్కులు, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తంగా 4,04,993 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ : ఎస్‌పి

కోబాల్టు పేటలో కార్డన్ సెర్చ్ - రౌడీషీటర్ల కదలికలపై ఆరా

పత్రాల్లేని 61 బైకులు, 4 ఆటోలు స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ ఆదేశించారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోబాల్ట్‌పేట 3వ లైన్ నుండి 7వ లైన్ వరకు శుక్రవారం నిర్వహించిన కార్డన్ సెర్చ్‌లో ముగ్గురు డిఎస్‌పిలు, 8 మంది సిఐలు, 12 మంది ఎస్సైలు, పోలీస్ సిబ్బంది 125 మందితో పాల్గొనగా ఎస్పీ పర్యవేక్షించారు. ప్రతి వీధిలో పర్యటించి స్థానికులతో మాట్లాడి, శాంతి భద్రతలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు. డ్రోన్ కెమెరాతో పరిశీలించారు. సిసి కెమెరాలు

2లో



కోబాల్టుపేట వాసులతో మాట్లాడుతున్న ఎస్పి సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఆర్టీసీ ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

రోజుకు 21 లక్షల మంది మహిళల ప్రయాణం

- లక్ష్యానికి అనుగుణంగా స్త్రీ శక్తి అమలు
- ఆర్‌టిసి ఉద్యోగులు సేవలు ప్రశంసనీయం
- మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్త్రీ శక్తి పథకం అమలులో భాగంగా రాష్ట్రంలో రోజుకు 25 లక్షల మంది మహిళలను గమ్యస్థానాలకు చేర్చాలన్న లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు గరిష్టంగా రోజుకు 21 లక్షల మందిని చేరుస్తున్నామని ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. పొన్నూరులో ఆర్‌టిసి ఉద్యోగుల అభినందన సభలో శుక్రవారం పాల్గొన్న ఆయన ఉత్తమ సేవలు అందించిన, ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణంలో ఉద్యోగులు మరింత సంయమనంతో వ్యవహరించాలని, కోప్పడకుండా ఓపికగా, ఓర్పుతో వ్యవహరించాలని చెప్పారు. గతంలో టిక్కెట్ కొని ప్రయాణించే మహిళలు 16 లక్షల మంది ఉండేవారని, ఇప్పుడు 21 లక్షల మంది ప్రయాణిస్తున్నారని తెలిపారు. రెండునెలల్లో 1050 కొత్త ఎలక్ట్రికల్ బస్సులు వస్తాయన్నారు. ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడుతుందన్నారు.

సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ : ఎస్‌పి

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడెక్కడున్నాయి? వాటి పనితీరుపై పరిశీలించారు. సున్నిత ప్రాంతాలు, జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా అనుమానితుల వివరాల పరిశీలన, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల వివరాలు, వారి యొక్క కదలికల గురించి ఆరా తీశారు. ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని మొత్తం 61 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోల గుర్తించారు. పత్రాలు చూపిన వారికి వాహనాలను తిరిగిస్తామని, లేకుంటే సీజ్ చేస్తామని తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా నేరాలు చేసి ఇక్కడ ఉంటున్నారా? అనుమానితులు ఎవరైనా సంచరిస్తున్నారా? అనే కోణంలో ఫింగర్ ప్రింట్స్ పరికరాలతో కొంతమందిని తనిఖీ చేశారు. కోబాల్ట్‌పేటలో ఉన్న ఇద్దరు రౌడీషీటర్లు, 10 మంది సస్పెక్ట్ షీటర్ల కదలికల గురించి ఆరా తీశారు. గంజాయి నిర్మూలన దిశగా కృషి చేస్తున్నామని, గత ఆరు నెలల్లో సుమారు 35 కేసుల్లో 200 మంది పైగా నిందితులను గుర్తించామని చెప్పారు. గంజాయి ముఠా సంచారం, యువకుల అల్లర్లు, రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లను కట్టడి కోసంఇప్పటికే తెనాలి, మంగళగిరి, తాడేపల్లిలోనూ కార్డెన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు అరవింద్, శ్రీనివాసరెడ్డి, శివాజీరాజు, పట్టాభిపురం సిఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోళ్ల వ్యాపారులనూ వదలని కూటమి నేతలు : కాసు మహేష్‌రెడ్డి



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైన్స్, మైన్స్ వ్యాపారాలను దౌర్జన్యంగా తమ ఆధీనంలోకి తీసుకున్నారని చివరకు కోళ్ల వ్యాపారంలో సైతం అక్రమార్జన కోసం గురజాల ఎమ్మెల్యే అనుచరులు బెదిరింపులకు పాల్పడడం హాస్యాస్పదంగా ఉందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. నరసరావుపేటలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధులు దిగజారి చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. తెలంగాణ నుండి కోళ్లని కొనుగోలు చేసి ఏపిలో వ్యాపారం చేసుకునే గురజాల నియోజవర్గానికి చెందిన వ్యాపా రులు వైసిపి సానుభూతిపరులనే కక్షతో ఆర్థికంగా దెబ్బ తీయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నాయకుల ఆదేశాలతో పోలీసులు దుకాణాలు మూయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ఎమ్మెల్యేలు అక్రమార్జనపై కాకుండా వేధింపులకు పాల్పడకుండా అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు అంద జేసి ప్రజాధరణ పొందాలని హితవు పలికారు.

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి



ప్రజాశక్తి - పెదకాకాని : గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరని సిఐ టి.పి.నారాయణస్వామి అన్నారు. వినాయక చవితిని శాంతి భద్రతలతో చేసుకునేలా జిల్లా పోలీస్ శాఖ జారీ చేసిన అన్ని సూచనలు పాటించాలని, అన్ని కమిటీలు, నిర్వాహకులు విగ్రహ ప్రతిష్టకు ముందుగానే పోలీసులు అనుమతి తీసుకోవాలని కోరారు. వివాదాస్పద స్థలాలు లేదా ట్రాఫిక్ అంతరాయం కలిగించే ప్రదేశాలలో విగ్రహాలు పెట్టొద్దని చెప్పారు. విగ్రహాల వద్ద 24 గంటల భద్రతను నిర్వాహకులే ఏర్పాటు చేయాలని, కనీసం నలుగురు వాలంటీర్లు ఎప్పటికప్పుడు విధులు నిర్వహించాలని సూచించారు. బలవంతపు వసూళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం తప్పనిసరిగా రాత్రి 11 గంటలలోపు పూర్తి చేయాలన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, పోలీసుల నుంచి ముందుగానే అనుమతులు పొందాలని ఫిరంగిపురం సిఐ శివరామకృష్ణ సూచించారు. నిమజ్జన సమయాలు, రూట్ మ్యాప్ వివరాలను పోలీసులకు ముందగానే తెలపాలన్నారు. అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మహిళల బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ



స్థానిక నరసరావుపేట రోడ్డులోని నిర్మల ఐసీఎస్ఈ స్కూల్ క్యాంపస్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మెంటన్ మహిళా జట్టు, సబ్ జూనియర్ బాలికల జట్లకు శిక్షణ శిబిరాన్ని నిర్మల విద్యాసంస్థల సుపీరియర్ సిస్టర్ సిసిలీ ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మాట్లాడుతూ కోచింగ్ క్యాంపులో బాగా మెలుకువలు నేర్చుకొని రాష్ట్రస్థాయి పోటీలలో రాణించాలని అన్నారు. ఈ కోచింగ్ క్యాంపు నందు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి 24 మంది పాల్గొంటున్నారని కోచింగ్ క్యాంప్ నిర్వాహకులు జిల్లా జాయింట్ సెక్రెటరీ జోనా నాయక్ తెలిపారు. ఈ కోచింగ్ క్యాంపుకు ఎంఎస్ ఎలక్ట్రానిక్స్ అధినేత మస్తాన్ వలి క్రీడా కారిణి లకు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కోచింగ్ క్యాంప్ ఈనెల 28 వరకు జరుగుతుందని అనంతరం ఇదే నెలలో 29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా చేవెళ్లలో జరిగే 11 వ రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడా కారిణి లు పాల్గొంటారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ ఇన్నారెడ్డి, డాక్టర్ తేజ చంద్ర, ఎన్ఎస్పి పాఠశాల హెచ్ఎం సిహెచ్ వీరప్పయ్య లు క్రీడా కారిణి లను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ హై స్కూల్ పిడి ఆర్ రాధాకష్ణమూర్తి, పీఈటీలు శ్రీను, గోపి, సంధ్య మరియు గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసరావు, ఈ. శివశంకర్, ఉపాధ్యాయులు వీరాంజనేయులు, ఏడి ఆర్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతపై ప్రొఫెసర్లతో తనిఖీ : కమిషనర్



ప్రజాశక్తి-గుంటూరు

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో చేయాలని, పనులను ఎమినిటీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఆర్టీఓ ఆఫీస్ రోడ్డులో జరుగుతున్న సెంట్రల్ డివైడర్ పనులను, రెడ్డిపాలెం, గోరంట్ల, శ్రీనగర్, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. నాణ్యతాలోపాలు గుర్తిస్తే సంబంధిత ఎమినిటీ కార్యదర్శి, ఏఈలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి ప్రొఫెసర్ల ద్వారా క్వాలిటీ పరీక్షలు చేయిస్తున్నామన్నారు. అనంరతం రెడ్డిపాలెం, గోరంట్ల ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, శివారు ప్రాంతాల్లోని భవన నిర్మాణదారులు తప్పనిసరిగా డ్రైన్‌ని మేజర్ డ్రెయిన్ వరకు నిర్మాణం చేయాలన్నారు. పట్టాభిపురం మెయిన్ రోడ్‌లోని జిఎంసి షాపింగ్ కాంప్లెక్స్‌ని పరిశీలించి, షాప్‌ల అద్దెలు, లీజు గడువుపై రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పర్యటనలో ఇన్‌ఛార్జి ఎంహెచ్‌ఓ రామారావు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులకు రూ.41.21 లక్షల రుణాల పంపిణీ



ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి చిన్న పంజా వీధిలోని జీడీసీసీ బ్యాంకు మంగళగిరి శాఖ కార్యాలయంలో ది మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం రుణాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సంఘం చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి హాజరయ్యారు. సొసైటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నాలుగు రోజులకే రైతులకు రుణాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. రూ.41.21 లక్షల రుణాలను రైతులు సద్వినియోగం చేసుకొని పంట బాగా పండించి అభివృద్ధి చెందాలని చెప్పారు.

బదీలపై వెళ్తున్న అసిస్టెంట్ మేనేజర్‌కు సత్కారం

స్థానిక జీడీసీసీ బ్యాంక్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ నార్ల సరిత ఉండవల్లి బ్రాంచ్‌కు బదిలీపై వెళుతున్న సందర్భంగా సిబ్బంది సత్కరించారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి పీఏసీఎస్ చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి, తెనాలి క్లస్టర్ జీడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుంకర శ్రీనివాసన్ హాజరై విధి నిర్వహణలో సరిత పనితీరును అభినందించారు. మంగళగిరి పీఏసీఎస్ డైరెక్టర్లు అందే శివశంకరరావు, వాసా వేణుకుమార్, మంగళగిరి కురగల్లు పీఏసీఎస్ సీఈఓ ఆర్.రమేష్ బాబు, యర్రబాలెం, నూతక్కి పీఏసీఎస్‌ల సీఈవోలు టి.శ్రీకాంత్, ఆర్.శ్రీనివాసరావు, బ్యాంక్ సూపర్వైజర్లు జి.సాయిపవన్, ఎఎం వహీదా, క్యాషియర్ నిహాజ్ పాల్గొన్నారు.

గాదె పిచ్చిరెడ్డికి సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పెదకోనేరు వద్ద ఉన్న ది మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఇటీవల సంఘం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గాదె పిచ్చిరెడ్డిని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. సుందరరావు యాదవ్ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి టిడిపిలో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న పిచ్చిరెడ్డికి పదవి దక్కడం హర్షణీయమన్నారు. గతంలో సొసైటీ చైర్మన్‌గా చేసిన పిచ్చిరెడ్డి అనుభవం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింకా కోటేశ్వరరావు, దానబోయిన రామారావు, రుద్రు మురళి, దానబోయిన శివశంకరరావు, మద్దుల శ్రీకాంత్, కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - తెనాలి: మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు శుక్రవారం పలు వార్డులలో పర్యటించారు. 19వ వార్డు టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. వ్యర్థాలను కాల్వలో వేయొద్దని, డస్ట్‌బిన్‌లు ఉపయోగించాలని వ్యాపారులను కోరారు. కాల్వల పూడికతీత పనుల్లో ఉన్న పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ఫిరంగిపురం : మండల పరిధిలోని ఫిరంగిపురం, రేపూడి, గొల్లపాలెం, 113 తాళ్లూరు, వేమవరం, శిరంగిపాలెం, తక్కెళ్లపాడు, గరుడాచలపాలెం గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిపోనుందని ఏఈ దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపేస్తామని చెప్పారు.

గాంధీని చూసిన శతాధిక వృద్ధుడు మృతి



ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని ఈమని గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు సంక పూర్ణచంద్రరావు (104) శుక్రవారం మరణించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో గాంధీజీ పాదయాత్ర చేసినప్పుడు గ్రామానికి రాగా తాను గాంధీజీని చూశానని పూర్ణచంద్రరావు సగర్వంగా చెప్పుకునేవారు. ఆయన కుమారుడు, మనుమలు మనవరాళ్లు ఉన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రాంరెడ్డి తోట ప్రకాష్ నగర్ మూడో లైన్ లో శుక్రవారం ట్రాక్టర్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. నెహ్రూ నగర్ గేటు నుంచి మణిపురం బ్రిడ్జి వెళ్లే రోడ్డులో ద్విచక్ర వాహనపై వెళ్తున్న వ్యక్తిని వెనకనుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనం స్కిడ్ అయ్యి వాహనంపై వెళ్తున్న వ్యక్తి ట్రాక్టర్ కింద పడ్డాడు. ఆ వ్యక్తిపై ట్రాక్టర్ టైర్లు ఎక్కి పోవడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు. ఆ వ్యక్తి వివరాలు తెలియాల్సింది. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని

అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంలా ఉందని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడం తోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని ఈమని, రేవేంద్రపాడు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి రూ.4.80 లక్షల సిఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఈమని గ్రామానికి చెందిన మందపాటి సుజాతకు రూ.3.5 లక్షలు చెక్కును ఆమె ఇంటి వద్దే టిడిపి మండల అధ్యక్షులు కేశంనేని శ్రీఅనిత, నాయకులు పి.శ్రీనివాసరావు, పి.సాయి చైతన్య, కె.బుల్లబ్బాయి అందించారు. రేవేంద్రపాడుకు చెందిన దానబోయిన వెంకాయమ్మకు రూ.1.30 లక్షల చెక్కులను మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో అందజేశారు. ఎంపీటీసీ కె.మధుబాబు, వాస పద్మావతి, నాగేశ్వరరావు, వి.భార్గవ్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉండవల్లి సెంటర్ దౌర్జన్యం కేసులో బన్నీ అరెస్టు

ప్రజాశక్తి - తాడేపల్లి



మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్

నాలుగు రోజుల కిందట ఉండవల్లి సెంటర్లో దేవర మహేష్ పై దాడి చేసి సూర్యుని గాయ పరిచిన కేసులో జలచిత్ర వికాస్ అలియాస్ బన్నీని తాడేపల్లి ఎస్సై ఆర్ఎస్ శ్రీనివాస్ అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని తిమ్మాపురం బైపాస్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు సేఫ్టీకి సంబంధించి ప్రత్యేకంగా వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపు తున్న 51 మందిపై రూ. 52785ల జరిమానా విధించారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా యడ్లపాడు ఎస్సై టి.శివరామకష్ణ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రత మాకు ప్రథమ ప్రాధాన్యం. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. హెల్మెట్ ధరించండి, సురక్షితంగా ఉండండి అని సూచించారు.

తాగి నడిపినందుకు అరెస్టు

ప్రజాశక్తి-ఈపూరు

మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.ఉమామహేశ్వరరావు శుక్రవారం తెలిపారు. వారిని వినుకొండ కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయండి

ఎడిఎ రవికుమార్

ప్రజాశక్తి - ఈపూరు

రైతులు పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వినుకొండ ఏడిఏ సిహెచ్ రవికుమార్ అన్నా రు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అగ్ని గుండాల గ్రామ సచివాలయంలో రైతులకు అవగాహన సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏడీఏ మాట్లా డుతూ గతేడాది సాగు చేసిన పొగాకు నిల్వలు అధిక మొత్తంలో ఉన్నాయన్నారు. కొన్ని కంపెనీలు పొగాకు సాగు చేయాలని రైతులను ప్రోత్సహించి దిగుబడి అనం తరం ఆకులో నాణ్యత లోపాలను చూపి వెనకడుగు వేస్తు న్నాయన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా వరి, మొక్క జొన్న, మినుము,పెసర తోపాటు ఉద్యాన పంటలైన ఆయిల్ ఫామ్, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, మామిడి పండ్ల తోటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొంద వచ్చున్నారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం రాయితీ అందిస్తుంద న్నా రు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిం చాలని రైతులను కోరారు. ఆయనతోపాటు ఏవో ఆర్ రామారావు ఉన్నారు.

వృద్ధుడి హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి



డబ్బు కోసం వృద్ధుడిని హత్య చేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సిఐ ఎస్.రమేష్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణ త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యాచకుడు వెంకటనారాయణ జూన్ 8న రాత్రి మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం హత్యకు గురైనట్లు నిర్ధారించి, కేసు నమోదు చేసి సిసి కెమెరా ఫుటేజ్ ద్వారా దర్యాప్తు చేపట్టారు. అవనిగడ్డ మండలం లంకమాన్యం ప్రాంతానికి చెందిన నిందితుడు కొల్లి రాజేష్‌ను అరెస్టు చేశారు. వృద్ధుడు యాచించగా వచ్చిన డబ్బును దగ్గర ఉంచుకొని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని సాయిబాబా గుడి వెనుక ఓ టింబర్ డిపో వద్ద నిద్రించాడు. అతని వద్ద డబ్బులు ఉన్న విషయాన్ని గమనించిన రాజేష్ నిద్రపోతున్న వెంకటనారాయణపై దాడి చేసి హతమార్చి నగదును అపహరించి పరారయ్యాడు. పైగా వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. మృతుని నుంచి అపహరించిన రూ.3 వేలలో రూ.300ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్సైలు ఎన్.ప్రకాశరావు, కరిముల్లా, కానిస్టేబుల్స్ మురళి, జయకర్‌బాబు, సురేష్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెదకూరపాడు



పెదకూరపాడుకు చెందిన జిఆర్‌సిఆర్‌కే చైతన్య విద్యార్థులను శాప్ డైరెక్టర్ రమణారావు అభినందించారు. నాగార్జున యూనివర్సిటీలో జరిగిన అండర్ 22 వాలీబాల్ బాలికల విభాగంలో చైతన్య స్కూలు జోనల్ స్థాయిలో రెండవ స్థానం పొందినట్లు డైరెక్టర్ రాము తెలిపారు. మొదటి మ్యాచ్ బాపట్ల, రెండవ మ్యాచ్ నెల్లూరు టీమ్ లపై గెలిచి, ఫైనల్లో ఎన్టీఆర్ జిల్లా టీమ్ తో స్వల్ప తేడాతో ఓటమి చెంది రెండవ స్థానం సాధించి నట్లు తెలిపారు. ఏడు జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో రెండవ స్థానంలో నిలవటం అభినందనీయమన్నారు.

ఒరిజినల్ ఎంప్లాయి ఐడి కార్డు పోయినది

పల్నాడు జిల్లా,నరసరావుపేట పట్టణం, నవోదయ నగర్, కాశిరత్నం స్కూల్ సమీపంలో నివసించే పెమ్మసాని రమణయ్య S/o చంద్రయ్య అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నేను Narasaraopet Axis Bank Duty Manager గా విధులు నిర్వహిస్తున్నాను. నాకు చెందిన Employee ID కార్డు (No.357053) ది.5-08-2025న బ్యాంక్ నుండి ప్రకాష్ నగర్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా Employee ID card మార్గంమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. సదరు ఐడి కార్డు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ నందు లేదా నరసరావుపేట బ్రాంచ్ నందు అందజేయ గలరు. అట్లు కాకుండా దానిని దుర్వినియోగ పరిస్తే చట్ట ప్రకారం నేను తీసుకొను చర్యలకు బాధ్యులగుదురని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు నాల్గవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో

I.A. No. 296/2023 in I.A. No. 301/2023 in I.A. No. 302/2023 in O.S.No.507/2023

బిట్వీన్:

బూరుగుల సురేష్ .... పిటీషనరు/వాది

మరియు

బూరుగుల రాజ్యం @ రాజ్యలక్ష్మి ..... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,

ఆర్-1/డి-1: బూరుగుల రాజ్యం @ రాజ్యలక్ష్మి, భర్త. బి.వీరభద్రం,

ఆర్-2/డి-2: బూరుగుల వీరభద్రం, తండ్రి. లేటు మంగయ్య,

ఆర్-3/డి-3: బూరుగుల శారద, భర్త. బి.సత్య వెంకట శ్రీనివాసరావు,

అందరి నివాసం.పాత డోర్ నెం.16-24-06, కొత్త డోర్ నెం.60-10-770,అక్కనప్రగడ వారి వీధి,పాత గుంటూరు, కొత్తపేట పోస్టు, గుంటూరు (సిటీ & జిల్లా)

పై నంబరు పిటిషన్లు వాది పైకోర్టులో ముగ్గురు ప్రతివాదులపై ఇంజంక్షన్ దావా వేసినారు. సదురు దావాలో ప్రతివాదులకు పై కోర్టు వారి నుండి నోటీసులను ఎన్నిసార్లు పంపినను ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా వెనక్కి పంపుతున్నారు. సదరు నోటీసుల నిమిత్తం పై కోర్టు వారు ది. 22.09.2025న వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం. 10:30లకు పై కోర్టు వారి ఎదుట రెస్పాండెంట్లు/ప్రతివాదులు స్వయంగా గాని లేదా మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనని యెడల పై పిటిషన్ లను మీపరోక్షముగా పై కోర్టు వారిచే విచారించి తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది. 22.09.2025

శ్రీ పొన్నూరి బాల దస్తగిరి,
శ్రీ గూడూరు అశోక్ కుమార్,
న్యాయవాదులు, గుంటూరు-6
సెల్ నం. 83400 10102

Suit Summons

IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
O.S.No.761/2014

Between:

Khatiza Begum & Others ... Plaintiffs

And

Pathan Sha Ali Khan & Others ..... Defendants

To,

D-13: Pathan Fayaz Khan,S/o.late Hassan Khan,R/o. D.No.17-1-37, Bara Imam Panja Street, Suddapalli Donka Road, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలో 13వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.29-08-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉదయం గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:29-08-2025

సయ్యద్ నబి జిలానీ,
వాదులు తరపు న్యాయవాది, గుంటూరు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు పొందుగుల ఆదిరెడ్డి S/o మల్లారెడ్డి, డోర్. నెం.3-88, వితంరాజుపల్లి గ్రామం, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా వారు యిచ్చిన సమాచారం మేరకు ఈ పబ్లిక్ నోటీసు ఇవ్వడం జరిగినది.

నా క్లయింటు వినుకొండ సబ్ రిజిష్టర్ వారి కార్యాలయములో రిజిష్టర్ కాబడిన దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1628/2010 ద్వారా ది.10-03-2010న ఈక్రింది షెడ్యుల్ ఆస్థిని పొందుగుల కోటిరెడ్డి S/o బ్రహ్మారెడ్డి గారి ద్వారా పొందియున్నారు. సదరు డాక్యుమెంటును ది.14-08-2025న మధ్యాహ్నం 1.00 సమయములో జిరాక్స్ నిమిత్తం వినుకొండ పట్టనముకు వచ్చి, సురేష్ మహల్ దగ్గరలో యున్న జిరాక్స్ షాపులో జిరాక్స్ తీసుకొని, తిరిగి తన స్వగ్రామముమైన వితంరాజుపల్లి గ్రామమునకు ఆటోలో వెళ్ళడం జరిగినది. నా క్లయింటు ఇంటికి వెళ్ళిన తరువాత డాకుమెంట్స్ చూసుకొనగా ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 1628/2010 కనిపించలేదు. సదరు దస్తావేజు డాక్యుమెంటును చుట్టుపక్కల మరియు తను వచ్చిన మార్గమధ్యములో మరియు వినుకొండ పట్టణములోని జిరాక్స్ షాపు వద్ద ఎంత వెతికినను ఎక్కడా కనిపించియుండలేదు. సదరు డాక్యుమెంటును ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అప్పగించగలరు.

కావున ఈ క్రింది షెడ్యుల్ ఆస్థిపై ఎవరికైనా ఎటువంటి హక్కులు గానీ, అభ్యంతరములు గానీ యున్న యెడల ఈ ప్రచురణ జరిగిన 7 రోజులలో తెలియపరచగలరు. అట్లు తెలియపరచని యెడల ఈ యొక్క షెడ్యుల్ ఆస్థి నిర్వివాద ఆస్థి (తగాయిదాలు లేనటువంటిఅస్థి)గా భావించెదరని తెలియజేయుచున్నాము.

షెడ్యుల్ : పల్నాడు డి., నరసరావుపేట రి.డి., వినుకొండ సబ్.డి., వినుకొండ మండలం, వితంరాజుపల్లి గ్రామ డి.నెం. 43-5రు దాఖలా య.0-54ట్ల వ్యవసాయ భూమి.

హద్దులు:

తూర్పు : భవనం వెంకట రామిరెడ్డి గారి భూమి,
పడమర : వజ్రాల పార్వతి గారి భూమి,
ఉత్తరం: భవనం కోటిరెడ్డి గారి భూమి,
దక్షిణం :పిచికలపాలెం పోవు రోడ్డు .

భవనం కాళేశ్వరరెడ్డి, న్యాయవాది
సెల్.నెం. 9848881385
ఆళ్ళ మహేశ్వరరెడ్డి, న్యాయవాది
కొత్తపేట, వినుకొండ
సెల్.నెం. 8790782824

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం సెయింట్ ఆన్స్ స్కూల్ రోడ్, ప్రకాష్ నగర్ R/o D.No;12-8-1 కు చెందిన బోయిన శివ మనోజ్ యాదవ్ S/o పిచ్చేశ్వరరావు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాకు చెందిన ఒరిజినల్ ఫార్మసీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (Document No.DR 366,Validity end by 31-12-2020), మరికొన్ని ఇతర పత్రాలను జిరాక్స్ కొరకు ది.19-08-2025 న ఇంటి వద్ద నుండి బస్టాండ్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ నందు లేదా 9700646253 నందు సంప్రదించగలరు. సదరు సర్టిఫికెట్లు ఎవరికైనా వాటిని దుర్వినియోగ పరిస్తే చట్ట ప్రకారం నేను తీసుకొను చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

పేరు మార్పు

నేను అనుమకొండ మీనాక్షి W/o మేకల కృష్ణసుమంత్, నివాసం : డోర్ నెం. 5-78/36, కొప్పురావూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522508. ప్రస్తుతం మా మొదటి కుమారుడి యొక్క ఆధార్‌లో తన పేరు **మేకల హరి రామశివచరణ్ నాయుడు** గా నమోదు కాబడినది. ఇప్పుడు తన యొక్క బర్త్ సర్టిఫికెట్ ప్రకారం తన పేరును **మేకల హేమచరణ్ (Mekala Hema Charan)** గా మార్పు చేయుట జరుగుతుంది. కావున నేటి నుండి మా మొదటి కుమారుడి పేరును మేకల హేమచరణ్ **(Mekala Hema Charan)** గా పిలవుబడును. ఆధార్‌కారులో మార్పు కొరకు

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, R.R. DISTRICT AT :: L.B. NAGAR

O.S. No. 451 OF 2024

BETWEEN:

P. Anjamma & 2 Others .... Plaintiffs

AND

P. Narsing Rao & Others ... Defendants

To,

Sri Gangula Venkateswar Reddy, S/o. Late Gangula Anki Reddy, R/o. 203, Shubodaya Apartments, Bradi Peta, 6-14, Guntur District-522002.

... Defendant Nos. 44

NOTICE

It is submitted that you are Defendant No. 44 in the above Suit. The Hon'ble Court was pleased to order for the publication of this Notice for your appearance in the above Suit. The matter is posted on **16-09-2025** at **10:30** am. Therefore, you may appear before the Hon'ble Court either in person or through your counsel, failing which the matter will be decided in your absence. Hence, this Notice.

//BY ORDER OF THE HON'BLE COURT//

Regards,

VINOD KETHEPALLY,
Advocate
Flat No-107, Gayatri Nest Apt.,
Telecom Nagar, Gachibowli,
Hyderabad - 500 032.
Cell: 9959 69 0989

Notice

IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
I.A.No.228/2021 in O.S.No.761/2014

Between:

Khatiza Begum & Others ... Petitioners/Plaintiffs

And

Pathan Sha Ali Khan & Others .... Respondents/Defendants

To,

R-13/D-13: Pathan Fayaz Khan,S/o.late Hassan Khan,R/o. D.No.17-1-37, Bara Imam Panja Street, Suddapalli Donka Road, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.228/2021 పిటీషనులో 13 వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.29-08-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉదయం గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:29-08-2025

సయ్యద్ నబి జిలానీ,
పిటీషనర్లు/వాదులు తరపు న్యాయవాది, గుంటూరు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 6వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.990/2024

బిట్వీన్:

ముసిరిక @ నుసిరిక వెంకట రెడ్డి .... వాది.

మరియు

అన్నాపురెడ్డి నాగిరెడ్డి ... ప్రతివాది.

టు,

అన్నపురెడ్డి నాగిరెడ్డి, తండ్రి.సాంబి రెడ్డి,ఫ్లాటు నెం.5,5వ అంతస్తు కె.ఆర్.విల్లాస్, విద్యా నగర్ ఎక్స్ టెన్షన్, గుంటూరు (సిటీ & జిల్లా)

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:09-10-2025

డి.రామమోహన్ రావు,
వై.రాఘవేంద్ర రావు,
వాది తరపు అడ్వకేట్స్, గుంటూరు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION), GUNTUR
E.P. No. 78 / 2022 in O.S. No. 592 / 2013

Between:

Mannava Koteswara Rao ...DHR

And

Kondapati Lakshmaiah ...JDR

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టు వారు **ది.11-09-2025**వ తేదికి వాయిదా వేసినారు. కావున వేలంపాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥** లకు పైకోర్టువారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడుకొన వచ్చును. కోర్టువారి షరతులకు లోబడి పాటజరుగును.

Schedule:Property situated in Guntur District, Prathipadu Sub-District, Vangipuram Village, in D.No.199/8-A an extent of Ac.0.33 cents agricultural land is being bounded by:-**East:**Tank Bund, **South:** Arumalla Alia and others, **West:** Kandra Sambasiva Rao, **North:**Macherla Koteswara Rao Within the above boundaries an extent of Ac.0-33 cents of agricultural land.

BY ORDER OF THE COURT
DHR Value : 5,00,000/-
Amin Value: 6,60,000/-
Market Value : 11,00,000/-(Per Acre)
Proclamation and sale on:11.09.2025.
Further hearing: 18.09.2025.

కె.వి.ఆర్.హెచ్. ప్రసాద్
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9849084816

సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాచర్ల నియోజకవర్గ సర్వతోముఖాభివద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఎన్.ఆర్.జిఎస్, మున్సిపల్, వ్యవసాయ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. పంచాయతీరాజ్, ఎన్. ఆర్‌జీఎస్ శాఖల ద్వారా నియోజకవర్గానికి మంజూరైన పలు గ్రాంట్లు, సకా లంలో పనులు గుర్తించి, నిధుల సద్వినియోగంపై అధికారులకు పలు సూచనలు చేశారు. పట్టణంలో నూతనంగా నిర్మించనున్న సిసిరోడ్లు, పట్టణ ఇన్నర్ రింగ్ రోడ్లకు సంబంధించి పలు అంశాలను టౌన్ ప్లానింగ్ ద్వారా సమీక్షించారు. ఖరీఫ్ సీజన్ మొదలైన సందర్భంగా రైతులకు సకాలంలో ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణు నియోజకవర్గ స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ

పని చేయకపోతే చర్యలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రజలందరికీ అందుబాటులో ఉండి సర్వీసులు సకాలంలో అందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి షేక్ సుభాని, పెదకూర పాడు ఎండిఓ సోమయాజులు అన్నారు. మండలంలోని ముస్సాపురం, పాటి బండ్ల, జలాల్పురం సచివాలయాలను వారు శుక్రవారం తనిఖీ చేశారు. సిబ్బంది పని తీరుని అడిగితే తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. సకాలంలో హాజరు వేస్తున్నారా లేదా అని పరిశీలించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జలాలపురం గ్రామ సచివాలయంలో ఈశ్రమ కార్డులు, ఆయుష్మాన్ భారత కార్డులు స్పెషల్ డ్రైవ్‌గా నిర్వహిస్తూ లబ్ధిదారులకు అందించారు. ముస్సా పురం, పొడపాడు అంగన్వాడి సెంటర్లను వారు పరిశీలించి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కమల, షరీఫ్, రత్నరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన పొగాకు చెక్కులు

ఊపందుకున్న పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నలబర్లీ పొగాకు కొనుగోళ్లు ఊపందుకున్నాయి. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో నలబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 2వ తేదీన ఏర్పాటు చేశారు. నలబర్లీ పొగాకు గిట్టుబాటు ధర లేక పోవటంతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పొగాకు నాణ్యతను బట్టి కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రానికి శుక్రవారం ఒక్క రోజే 250 పొగాకు చెక్కులను రైతులు తీసుకొచ్చారు. వీటిలో నాణ్యత లేని 45 పొగాకు చెక్కులను తిరస్కరించారు. నేటి వరకు 990చెక్కులను కొనుగోలు చేసినట్లు బయ్యర్ తెలిపారు. హెచ్‌డిఎక్స్ క్వాలిటీ 815చెక్కులు, హెచ్‌డిఎం క్వాలి టీ 175 పొగాకు చెక్కులు, హెచ్‌డిఎక్స్ రూ.6వేలు హెచ్‌డిఎం రూ.9 వేలు చొప్పున కొనుగోలు చేసినట్లు చెప్పారు.

బిజెపి కుట్రలు, కుతంత్రాలను తిప్పి కొట్టాలి

బహిరంగ అధ్యయన వేదికలో పలువురు ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

బిజెపి కుట్రలు కుతంత్రాలను దేశ ప్రజలంతా ఐక్యంగా తిప్పి కొట్టాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక 20వ వార్డులో ఐదు పట్టణ కార్యదర్శి గతి ఉమ్మశ్రీ అధ్యక్షతన బహిరంగ అధ్యయన వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్న పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం వచ్చాక సోవియట్ రష్యా ఆధ్వర్యంలో అనేక రకాల సహాయ సహకారాలు భారతదేశానికి అందాయని అన్నారు. అందులో విశాఖ స్టీల్ ప్లాంట్, వ్యవసాయ యంత్రాలు ఉన్నాయన్నారు. సోషలిజం లో ప్రతి ఒక్కరికి తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్యం ప్రభుత్వాలే అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. కానీ మన ప్రభుత్వాలు ఆ పరిస్థితి లేకుండా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్ని కారు చౌకగా కార్పొరేట్లకు అప్పజెప్పడం, రాష్ట్రాలకు ఉన్న హక్కులు హరించడం, జీఎస్టీ పేరుతో రాష్ట్రాలకు వచ్చే ఆదాయాన్ని లాగేసుకోవడం దుర్మార్గమన్నారు. బిజెపి 2014 అధికారంలోకి వచ్చినప్పటి నుండి హక్కులను హరించి వేస్తోందన్నారు. ఇవే కాకుండా దేశంలో హిందువులకు, ముస్లింలకు, క్రైస్తవులకు కుల, మతాలమధ్య చిచ్చు పెడుతూ ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తోందన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ దాని స్థానంలో మనువాదాన్ని తీసుకురావడానికి బిజెపి విశ్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలు అందరూ చైతన్యంతో బిజెపి వ్యవహార శైలి తిప్పి కొట్టాలని బహిరంగ అధ్యయన వేదికలు పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ప్రజా సంఘం నాయకులు ధరణికోట విమల, సుధా, అనుముల వీరబ్రహ్మం, ప్రభాకర్, గడ్డం సుసులోవ్, కూరపాటి శంకర్రావు, యోగయ్య, పొట్టి సూర్య ప్రకాశరావు, సిఐటియు పట్టణ కన్వీనర్ జడ రాజ్ కుమార్, స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.



20వ వార్డులో జరుగుతున్న బహిరంగ అధ్యయన వేదిక

పిఎసిఎస్ చైర్మన్లకు శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న రోజుల్లో సహకార వ్యవస్థ ద్వారానే ప్రజలకు బహుళ ప్రయోజనాలు చేకూరనున్న నేపథ్యంలో సహకార వ్యవస్థను, సహకార సంఘాలను బలోపేతం చేయాలని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. శుక్రవారం నరసరావుపేట జిడిసిసి బ్యాంక్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్ పర్సన్‌లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్యాష్ క్రెడిట్ లోన్లకు ఇప్పుడు ఉన్న షేర్ ధనం 5 శాతాన్ని తగ్గించడానికి ఆప్కాబ్ ద్వారా నాబార్డ్ వారిని కోరుతున్నామని తద్వారా రైతులకు సంఘాల ద్వారా మరింత ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ తరపున డిప్యూటీ రిజిస్ట్రార్, అధ్యాపకులు నాగ శ్రీనివాస్ నూతనంగా ఎంపికయిన పిఎసిఎస్ చైర్ పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు సహకార వ్యవస్థ నిర్మాణం, పర్యవేక్షణ, సంఘ సభ్యుల విధివిధానాలు, పాలక వర్గం, మహాజన సభ పాలకవర్గ సభ్యుల అధికారాలు, బాధ్యతలు, ఆడిటింగ్ సిస్టం పిరియాడికల్ ఇన్స్పెక్షన్, సభ్యుల అర్హతలు, 1964 ఏపీ సిఎస్ చట్టంలో ఉన్న మార్పులు, 2025 కంప్యూటరైజేషన్ ఆఫ్ పిఎసిఎస్‌లు, తద్వారా పారదర్శక ఆర్థిక విధానం అమలు చేయుట సహకార రంగంలో సక్సెస్ సొసైటీలు ఈపూరు, నూతక్కి, ములకనూరు పిఎసిఎస్‌ల గురించి వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పల్నాడు జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో వినుకొండ బ్రాంచ్ కింద ఉన్న శావల్యాపురం, ఈపూరు కారుమంచి సొసైటీలలో పెట్రోల్ బంకులు, కోల్డ్ స్టోరేజ్‌లతో ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిడిసిసి బ్యాంకు సీఈవో అజయ్ కిషోర్, డివిజనల్ సహకార అధికారి కే తిరుపతయ్య జిల్లాలోని అన్ని పిఎసిఎస్ ల చైర్ పర్సన్‌లు హాజరయ్యారు. సంఘ సీఈఓ లు శ్రీనివాస రావు, కంటుశీను, నారాయణ, మేనేజర్ రమాదేవి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్వర్ణ చినరామిరెడ్డి, షేక్ రహంతుల్లా, కార్తీక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మక్కెన మల్లికార్జునరావు

గ్రామీణాభివృద్ధిలో సొసైటీల పాత్ర కీలకం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్రామీణాభివద్ధిలో కోపరే టివ్ సొసైటీల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో ది ఆంధ్ర బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్‌గా కంచెటి సుబ్బారావు, మెంబర్లు గా గణేషు రతయ్య, చల్లా కుటుంబయ్య ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లా డుతూ కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బి-సొసైటీలో బకాయిలు త్వరగా చెల్లించేలా చూసి రైతులకు మెరు గైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమం లో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మంచౌదరి, యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు టిడిపి నాయకులు మక్కపాటి రామ చంద్రరావు, దరు వూరి నాగేశ్వరావు బత్తుల వెంకట స్వామి పాల్గొన్నారు.

నరసరావుపేట అభివృద్ధికి రూ. 4 కోట్లు మంజూరు చేయండి

మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం రాష్ట పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నరసరావు పేట మున్సిపాలిటీలో చేపట్టాల్సిన తక్షణ అభివృద్ధి పనులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, మరమ్మతుల కోసం అవసరమైన రూ 4 కోట్ల నిధులను విడుదల చేయాలని మంత్రి నారాయణను కోరగా సానుకూలంగా స్పందించారన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సమస్యలకు సంబంధించి ఫిర్యాదులను అందు కున్నారు. సుమారు 200 మంది తమ ఫిర్యాదులు వచ్చాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి, ఆయా అర్జీలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు



మాట్లాడుతున్న చిన్నం శ్రీనివాసరావు

అసెస్‌మెంట్ బుక్ విధానాన్ని రద్దు చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన అసెస్ మెంట్ బుక్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలో ప్రశ్నపత్రాల విధానాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నం శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ సత్తెనపల్లి మండల శాఖ కార్యాలయంలో గురువారం కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అసెస్‌మెంట్ బుక్ విధానంలో పరీక్షలు నిర్వహించడం వలన విద్యార్థులకు ఎటువంటి అదనపు ప్రయోజనం కలగకపోగా టీచర్లు విలువైన బోధన సమయం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కిషోర్ కుమార్ మాట్లాడుతూ టీచర్లకు కేటాయిస్తున్న బోధనేతర పనుల నుండి వారిని తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సత్తెనపల్లి శాఖ ప్రధాన కార్యదర్శి విష్ణు మూర్తి, సీనియర్ నాయకులు వెంకట్రావు శేషురెడ్డి శేషగిరి అన్వర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

జూనియర్ డాక్టర్లకు లైవ్ సర్జరీ వర్క్‌షాప్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జూనియర్ వైద్యులు లైవ్‌సర్జరీ వర్క్‌షాపుల వల్ల మరింత విజ్ఞానాన్ని పొందవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన లైవ్‌సర్జరీ వర్క్ షాపును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇఎన్‌టి జూనియర్ డాక్టర్లకు లైవ్‌సర్జరీ వర్క్‌షాప్ నిర్వహించడం అభినందనీయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను యువ వైద్యులకు ఆచరణాత్మక అనుభవాన్ని, నైపుణ్యాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. సామాజిక స్పృహతో హాస్పిటల్ స్థాపిం చిన 26 ఏళ్ల నుండి జాతీయ పర్వదినాలలో ఏడాదికి మూడు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కృతజ్ఞతలు తెలిపారు. వర్క్‌షాప్‌లో వినుకొండ, కాకినాడ, తాడిపత్రి, త్రివేంద్రం, వరంగల్ నుంచి పలువురు జూనియర్ వైద్యులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం ఈనెల 24 ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈ మేరకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. యార్డు ఆవరణలో ఏర్పాట్లపై తెదేపా నాయకుడు కంచేటి సాయి బాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమాను లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన ఏర్పాట్లు చేయా లని తెలిపారు. అమరావతి నుంచి క్రోసూరు మార్కెట్ యార్డ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తోపాటు మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్సీ షరీఫ్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, నజీర్, మాజీ మంత్రి కె. ఎస్. జవహర్ పాల్గొంటారన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మొగల్ జాను, దూళ్ల సాంబశివరావు, అనుముల వెంకట్రామిరెడ్డి, గుడిపాడు బాషా, లేళ్ల వెంకట్రావు పాల్గొన్నారు.

ఇల్లు కట్టాలంటే కన్నీరే..



తిక్కిరెడ్డిపాలెం లే అవుట్‌లో కట్టుకుంటున్న ఇంటిలో పెరుగుతున్న పిచ్చి మొక్కలు, నడింపాలెం రోడ్లపై పెరిగిన తుమ్మ చెట్లు



ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పేద వాడికి సొంత ఇంటి కల కలగానే మిగులుతోంది. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు కట్టాలంటే కన్నీరు తిరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో పేద వాడి సొంతింటి కళ నెరవేర్చేందుకు పేదలకు సెంటు న్నర ఇళ్ల పట్టాలను ఇచ్చారు.. అయితే గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చారు కానీ ఇళ్లు నిర్మించు కోవడాని మూడు కేటగిరీలు కేటాయించినప్పటికీ లబ్ధిదారుడు ఇల్లు సొంతగా నిర్మించు కోవడాని కేవలం లక్షా 80వేల రూపాయలను మాత్రమే కేటాయించారు. కానీ ఒక ఇల్లు నిర్మించాలి అంటే కనీసం ఐదు లక్షల రూపాయలు కావాల్సి ఉంది అప్పటి తప్పిదం లబ్ధిదారునికి ఇంటి స్తలం కేటాయించిన ఇల్లు నిర్మించు కోవడాని సరిపడా డబ్బులు లేక కొంత మంది స్లాబ్ మట్టం, మరి కొంత మంది దర్వాజ మట్టం మరి కొంత మంది పునాది లోనే ఇంటి నిర్మాణం ఆపి వేశారు. అసలు డబ్బులు లేని వారు అయితే కాళీ స్థలాలను ఎటువంటి నిర్మాణాలు చేయకుండా అలానే వదిలేశారు. అధికారులు ఎన్నిసార్లు వారికి అవగాహన కల్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత ఇంటి నిర్మాణానికి గత ప్రభుత్వం ఎంత అయితే ఇచ్చారో కూటమి ప్రభుత్వం నిర్మాణాలకు వ్యయం పెంచుతారు అని ఎదురు చూసినప్పటికీ అయితే ఎస్.సి, ఎస్టీ, బి.సిల ఇల్లు నిర్మించే వారికి అదనంగా 50 వేలు మాత్రమే అదికూడా విడతల వారీగా ఇవ్వడానికి ముందుకు వచ్చింది. వివిధ దశల వారీగా ఆగిన ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు డబ్బులు పడ్డాయి కానీ నిర్మాణాలు ముందుకు సాగలేదు. ఇప్పుడు లబ్ది దారుడు అద్దె ఇంటికే పరిమితం అవ్వగా కొంత మంది నిర్మాణాలు చేపట్టి అప్పులు పాలు అయ్యాము అని లబోదిబో మంటున్నారు. ప్రత్తిపాడు మండలం లో మొత్తం 13 లే అవుట్లు ఉన్నాయి అందులో ప్రత్తిపాడు, తుమ్మల పాలెం, కోయవారి పాలెం మినహా ఎక్కడ నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు ముందుకు రాని పరిస్తితి ఏర్పడింది.ఇందులో నడింపాలెం,యనమదల గ్రామాల వారైతే ఊరు కి దూరంగా స్థలాలు ఇచ్చారు అని ఇచ్చిన రోజు నుంచి ఆందోళన చేశారు.ఇదిలా ఉంటే నడింపాలెం లే అవుట్ మార్గం చుట్టూ అడవి నీ తలపిస్తూ ఆ ప్రాంతమంతా అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు ఇల్లు నిర్మించు కొని ఉంటున్న రెండు కుటుంబాలు వారు కూడా అక్రమా గ్రావెల్ వారికి ఇల్లు నిర్మించు కొని ఉంటున్న వారికి రహదారి విషయమై గొడవలు కూడా జరిగిన సందర్భాలు ఉన్నాయి .మిగతా లే అవుట్లు వంగిపురం, తీక్కి రెడ్డి పాలెం, కొండేపాడు, నడింపాలెం, యనమదల, మొత్తం తుమ్మ చెట్లు మలిచి అడవిల కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పనులు లేక తెచ్చిన అప్పులు తీర్చలేక ఇంట్లో గడవటానికే కష్టంగా ఉంటుంది అని లబ్ధిదారుకు తెలుపుతున్నారు. అధికారులు కూడా ఇటు లబ్ధిదారులకు చెప్పలేక మండలంలో కనిపించని దాఖలు చోటు చేసుకున్నాయి.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొండారెడ్డి

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

కూటమిప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నలకపేట ఆటో డ్రైవర్స్ మరియు ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్రీ బస్ పథకం తీసుకొచ్చి నేపథ్యంలో ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఎన్నికల సమయంలో మోటార్ రవాణా కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆటో కార్మికులకు రూ 10,000 ఇచ్చిందని, తాము అధికారంలోకి వస్తే రూ 15000 ఇస్తామని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను తగ్గించి ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసి, వసూలు చేస్తున్న వెల్ఫేర్ పండును ఆటో కార్మికుల కోసమే వినియోగించాలని డిమాండ్ చేశారు. సాధికారిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఎస్‌కె.వి. శీను (వేపశెట్టి శ్రీను) జాన్ సైదా, ఆర్ శ్రీనివాసరాజు, నసిరుద్దన్, ఎస్‌కె. దివ్య, పీహెచ్ శ్రీనివాస్, పి.విజయ్, కె.విజయబాబు పాల్గొనారు.



ఎంఓయు పత్రాలు మార్చుకుంటున్న చిత్ర చిత్రం

ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీతో ఎఎన్‌యు ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రముఖ కన్సల్టెన్సీగా పేరొందిన రత్నాస్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలో ఎంఒయు కుదుర్చుకుంది. శుక్రవారం ఇన్చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్సల్టెన్సీ డైరెక్టర్ ఆర్. హరిప్రసాద్, వీసిలు ఎంఒయు పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో, వర్సిటీ ఇన్‌చార్జి రెక్టర్ ఆచార్య కె. రత్నషీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య సి. హెచ్. లింగరాజు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ యం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ యం.డి తౌసిఫ్ అహ్మద్, వలు విభాగాల కోఆర్డినేటర్లు డాక్టర్ బి. పూర్ణచంద్రశేఖర్, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ డి. అఖిలాజాన్, డాక్టర్ ఎసతీష్, డాక్టర్ కె. చైతన్య, డాక్టర్ వై, సునీత తదితరులు పాల్గొనారు.

30లోగా సర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో ఈనెల 30వ తేదీలోగా నిరక్షరాస్యుల వివరాలు నమోదు సర్వే పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మెప్మా సిఎంఎంలు, సిఓలను ఆదేశించారు. శుక్రవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో సర్వేపై మెప్మా సిబ్బందితో నగర కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డుల వారీగా మెప్మా ఆర్‌పిలు స్థానికంగా ఉండే నిరక్షరాస్యుల వివరాలను నిర్దేశిత ఫారంలో నమోదు చేయాలన్నారు. వీధి వ్యాపరుల గుర్తింపు సర్వే కూడా 25 తేదీ నాటికి పూర్తి చేయాలని, సర్వే రిపోర్ట్ మేరకు వారికి వెండింగ్ గుర్తింపు కార్డులు, జోన్ల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఉపా సెల్ పివో రామారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఆంజనే యులు, మెప్మా సిఓలు, సిఎంఎంలు పాల్గొన్నారు.

అక్టోబర్ 10 లోపు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో అనధికార లే అవుట్‌లలో ప్లాట్లు ఉన్న యాజమాను దారులు ఈ సంవత్సరం అక్టోబర్ 10వ తేదీలోపు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ ఎస్ ఆలిం భాష శుక్రవారం తెలిపారు. అనధికార లే అవుట్ క్రమబద్ధీకరణ పథకము - 2020 మార్పులతో కొనసాగింపు -2025 ద్వారా, దరఖాస్తు చేసుకొని క్రమబద్ధీకరించు కొనవలసినదిగా కోరారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - కొల్లిపర



వరదలు వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు శుక్రవారం కృష్ణా పరివార ప్రాంతమైన కొల్లిపర మండలంలోని బమ్మువానిపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ వరదలు కారణంగా అన్నవరపులంక, బొమ్మువానిపాలెం గ్రామాల్లో కొద్ది పాటి ఉద్యానపంటలు నష్టపోయినట్లు హార్టికల్చర్ అధికారి స్థానిక తహశీల్దార్‌తన దృష్టికితీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి విత్తనాలు ఎరువుల విషయంలో రైతులకు వెసులుబాటు కలిగే దిశగా పభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ విషయం కలెక్టర్ దృష్టికికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేస్తూ ఆస్తి నష్టం ప్రాణ నష్టం పశు నష్టం జరగకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు అంతేకాక వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సిద్ధార్థ, బొమ్మువానిపాలెం సర్పంచి కొల్లి రజిని, జనసేన నాయకులు ఎర్ర వెంకయ్యనాయుడు, నారాయణరెడ్డి, బి.కోటిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రజక వృత్తిదార్లకు సామాజిక రక్షణ చట్టం చేయాలి

ప్రజాశక్తి- తాడేపల్లి



రాష్ట్ర వ్యాప్తంగా రజకులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు విరివిగా జరుగుతున్నాయని, వాటి నివారణకు రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీలు అమలుకు గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 25వ తేదీన జరిగే ధర్నాలో రజక ఉద్యోగ, రజక యువత, కార్మిక వృత్తిదారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు కోరారు. అనంతరం కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. కరపత్రాలను వివిధ అపార్ట్‌మెంట్ల వద్ద రజక వృత్తిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం అపార్ట్‌మెంట్ వాచ్‌మన్, మేస్త్రి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు తాడేపల్లి మంగళగిరి నగర కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు, మాచవరపు నరసింహారావు, కొడాలి శ్రీనివాస్ రావు, కొండ్రాయిగుంట యానాదిరావు, వివిధ నివాస ప్రాంతాలలో రజక వృత్తిదారులు సభ్యులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంత పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచాలి



అడిషనల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌కు మొక్క అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని (అమరావతి) నగరంలో పనిచేసే పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాలని కోరుతూ శుక్రవారం స్థానిక సి ఆర్ డి ఎ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా రాజధాని ఏరియా పారిశుధ్య కార్మికల సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికుల జులై నెల పెండింగ్ జీతం వెంటనే చెల్లించాలని కోరారు. అమరావతి సామాజిక పెన్షన్‌రాని పారిశుధ్య కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కార్మికుల జీతాలు మాత్రం పెరగడం లేదన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్‌కు కార్మికులు మొక్కను బహుమతిగా అందజేయడం జరిగిందన్నారు. వివిధ సాంకేతిక కారణాలతో ఇంకొంతమంది పారిశుధ్య కార్మికులకు సామాజిక పెన్షన్ శాంక్షన్ కాలేదని, వారికి కూడా సామాజిక పెన్షన్ శాంక్షన్ చేయాలని కోరుతూ వారందరి ఆధార్ కార్డులు జత చేసి సి ఆర్ డి ఎ అడిషనల్ కమిషనర్ కు అర్జీ అందజేశామని రవి తెలిపారు. ఈ అంశాలపై అడిషనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని రవి తెలిపారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు కుంభా గోపిరాజు, ఎల్ సుఖవేణి, నల్లగొండ వీర్లంకమ్మ,మేకల మేరి, టి. వెంకటరమణ, సిహెచ్ చిన్న కోటేశ్వరి, జి.మరియమ్మ, డి.అనూష, టి.ఆదిలక్ష్మి, సిఐటియు నాయకులు పేరం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందని యూరియా

ప్రజాశక్తి - తెనాలిరూరల్



పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి కోరారు. మండలంలోని తేలప్రోలు, కంచర్లపాలెం గ్రామాల్లో పొలాలను ఆయన శుక్రవారం పరిశీలించగా పలు సమస్యలను కౌలురైతులు ఆయన దృష్టికి తెచ్చారు. వెదపద్ధతిలో ఇప్పటికే రెండు వరి నాట్లు వేశామని, వానల వల్ల దెబ్బతిన్న కారణంగా మళ్లీ నాట్లు వేయాలంటే ఎకరాకు రూ.18 వేలు అవుతుందని ఎర్రు సుబ్బారావు, అడుసుమిల్లి పవన్, నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. కౌలురైతు గుర్తింపు కార్డు తీసుకోవడానికి భూ యజమానులు అంగీకారం తెలపట్లేదని, నష్టపరిహారం ఇవ్వడానికి మాత్రమే సమ్మతిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎరువుల కేంద్రాల్లో డిఎపి, యూరియా కొరత ఉందన్నారు. సాంబిరెడ్డి మాట్లాడుతూ అధిక వర్షాలు కారణంగా పైర్లు కుళ్లి పొలాలు మైదానాలను తలపిస్తున్నాయని కౌల్దార్లను ప్రభుత్వం ఆదుకోవాలని, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలను ఏక మొత్తంగా ఇవ్వాలని కోరారు.

ప్రజలు సంతృప్తి చెందేలా పారిశుధ్యం

నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

ప్రజాశక్తి - గుంటూరు

స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరంలో నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ద్వారా నగరంలో పారిశుధ్యంలో మెరుగైన మార్పు రావాలని, అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కఋషి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి శనివారం నిర్వహించనున్న స్వర్ణాంధ్ర్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై నోడల్ అధికారులతో కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సంతృప్తి సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాస్, ఇంచార్జ యస్.ఈ సుందర్రామి రెడ్డి, ఇంచార్జి యం.హెచ్.ఓ రామారావు, కార్పొరేటర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



యోగా కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ వేణుబాబు

యోగా ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - మాచర్ల

యోగాతో సంపూర్ణ ఆరోగ్యమని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు అన్నారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఉచిత యోగ తరగతులు కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిగిన యోగ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత యోగ తరగతులు నిర్వ హించడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ రోజూ ఉదయం 7 నుంచి 8 గం వరకు పురుషులకు, సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు స్త్రీలకు ఉచిత యోగ క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9440006813, 9346162835లను సంప్రదించాలని తెలిపారు.

క్యాన్సర్ పట్ల డాక్టర్లకు అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని ప్రశాంతి రెసిడెన్సీలో శుక్రవారం క్యాన్సర్ పట్ల క్వాలిఫైడ్ ఎంబిబిఎస్ డాక్టర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్కా హాస్పిటల్ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ హేమంత్ మాకినేని, డాక్టర్ రాజునాయుడు పాల్గొన్నారు. క్యాన్సర్‌ను ప్రథమ దశలో గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందన్నారు. డాక్టర్ల కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు యరమల రామచంద్రారెడ్డి, కొండవీటి రామకోటయ్య, గుర్రం రాజశేఖర్ రెడ్డి, కమలహాసన్‌రావు, కేపీ చారి, శివ నాగిరెడ్డి, శ్రీకాంత్, మురళి పాల్గొన్నారు.



కామినేని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని బోయపాలెం గ్రామం అనంత లక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్‌లో శుక్రవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వ హించారు. కామినేని చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో కాకతీయ ఫౌండేషన్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన వచ్చింది. రెండు రోజులు నిర్వహించిన శిబిరంలో మొత్తం 300మందికి పరీక్షలు నిర్వహించగా అందులో అయిదుగురికి క్యాన్సర్ నిర్ధారణ అయిందన్నారు. వీరికి బసవ తారకం హాస్పిటల్‌లో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలను సామినేని చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు సామినేని కోటేశ్వరరావు పర్యవేక్షించారు.

మాప్‌అప్ కార్యక్రమ పరిశీలన

ప్రజాశక్తి - క్రోసూరు : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 12వ తేదీన నిర్వహించిన మాప్ అప్ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా రాష్ట్రీయ బాల సాస్త కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ రాజేశ్వరి శుక్రవారం క్రోసూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ని సందర్శించారు. అనంతరం మాట్లా డుతూ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేసుకోని పిల్లలకు వేయా లని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాబురావుకు సూచిం చారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాం సన్ ఆర్‌బిఎస్‌కే సూపర్‌వైజర్ కరిముల్లా ప్రధానోపాధ్యా యులు దుగ్గి బాబురావు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు

మండపాలకు అనుమతి తప్పనిసరి : పల్నాడు కలెక్టర్, ఎస్‌సి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు, చిత్రంలో ఎస్‌పి శ్రీనివాసరావు

వినాయక చవితి పండగ సందర్భంగా ఈ నెల 27వ తేదిన వినాయక ఉత్సవ నిర్వాహకులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సింగల్ విండో పద్దతిలో తప్పకుండా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి కె.శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వినాయక చవితి పండుగ ఉత్సవాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జిల్లాలో ప్రశాంత, ఆహ్లాదకరమైన వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్దేశిత నిమజ్జన ప్రదేశాలలో ప్రణాళిక ప్రకారం విగ్రహ నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో గజ ఈత గాళ్ళను, అవసరమైన చోట బోట్లను అందు బాటులో ఉంచాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో పబ్లిక్ అనౌన్స్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట ముందస్తు చర్యలలో భాగంగా విధిగా సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయా లన్నారు. జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన సిబ్బంది ద్వారానే నిమజ్జనం చేయాలన్నారు. మండపాల అను మతుల కోసం జిల్లాలో ఇప్పటి వరకు 271 మంది దరఖాస్తు చేసుకొన్నారని తెలిపారు. విగ్రాహాలు ఏర్పాటు చేసే ప్రదేశాల విషయంలో సమస్యలు లేకుండా చూడా లన్నారు. విగ్రహాల ఎత్తును బట్టి ఊరేగింపు జరిగే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున నిమజ్జన ప్రదేశం దగ్గరలోని మద్యం షాపులు మూసివేస్తా రన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మురళి, గురజాల ఆర్డీవో మురళీ కృష్ణ మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్‌పై అవగాహన సదస్సు



మొక్కను నాటుతున్న ఉద్యానశాఖ అధికారులు

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల మండలంలోని నాదెండ్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్‌పై శుక్రవారం అవగాహన సదస్సును ఉద్యానశాఖ పల్నాడు జిల్లా, గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో నిర్వహించారు. జిల్లా ఉద్యాన అధికారి ఐజవెంకట్రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ అంటే నూనె పంట. మార్కెట్లో ఎప్పుడు డిమాండ్ ఉన్న పంట. ప్రతి సంవత్సరం రూ. లక్ష కోట్లు ఖర్చుపెట్టి విదేశాల నుంచి 150 లక్షల టన్నుల వంట నూనెను దిగుమతి చేసుకుంటున్నారని తెలిపారు. ఆయిల్ ఫామ్ ప్రకృతి వైపరీత్యాలను సమర్ధ వంతంగా తట్టుకుంటుందన్నారు. కోతులు అడవి పందులు బెడద ఉండదన్నారు. నేరుగా రైతుల నుండి కంపెనీవారు రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేస్తారని తెలిపారు. ఇతర పంటలతో పోలిస్తే ఖర్చు పోను ఎకరాకు నికరంగా రూ.లక్షకు పైగా ఆదాయం మిగులుతుందన్నారు. జిల్లాలోని 5ఎకరాల్లో ప్లాంటేషన్ చేశామని తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగు, రాయితీ గురించి వివరించారు. ఆయిల్ ఫామ్ మొక్కలు ఖరీదుపై 100శాతం రాయితీతో హెక్టార్‌కి 150 మొక్కలు చొప్పున విదేశీ మొక్కలకు రూ.193లు దేశీ మొక్కలైతే రూ.133లు చొప్పున రూ.29వేలు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. సాగు ప్రోత్సాహంలో భాగంగా హెక్టారుకు 50 శాతం రాయితీపై నాలుగేళ్లకు గాను రూ.21వేలు మించకుండా, అంతరపంట సాగుకు నాలుగేళ్లకు రూ. 21వేలు రాయితీ ఇస్తారన్నారు. బిందు సేద్యం ద్వారా కూడా ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు నియమ నిబంధన ప్రకారం ఆయిల్ ఫామ్ సాగు చేసుకున్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు నలమోతు హరిబాబు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఐ.వెంకట్రావు, గోద్రెజ్ కంపెనీ డీజీఎ శ్యామ్, చిలకలూరిపేట ఉద్యానశాఖ అధికారి శ్రీలక్ష్మి, నాదెండ్ల మండల ఆర్ఎస్‌కె సిబ్బంది నాదెండ్ల రైతులు పాల్గొన్నారు.

చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మెగాస్టార్ చిరంజీవి సినిమా రంగంలో మాత్రమే కాక, సామాజిక, సేవా రంగంలోనూ అసాధారణమైన కృషి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని లాల్‌బహదూర్ కూరగాయల మార్కెట్ సెంటర్‌లో శుక్రవారం నరసరావు పేట చిరంజీవి యువత అధ్యక్షులు అద్దేపల్లి ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, కేక్‌కట్ చేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడారు. మెగా అభిమానులు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక భవిత స్కూల్‌లో విద్యార్థులకు అన్నదానం చేశారు. కాపు సంఘ అధ్యక్షులు పి. శంకర్, ఆర్.సుబ్బారావు, ఆర్.శ్రీనివాసరావు, ఏ. మోహన్ రావు, రామ్మోహన్, ఎం.తిరుపతిరావు, టి.శ్రీనివాసరావు, ఏ.శ్రీనివాసరావు, ఎన్.వెంకటేశ్వర్లు, జె. కోటేశ్వరరావు, బిజెపి నాయకులు ఆర్. రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల జనసేన పార్టీ కార్యాలయంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు శుక్రవారం నిర్వహించారు. జనసేన నాయకులు నాదెండ్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జనసేన సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు పాల్గొన్నారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బొర్రా వెంకటఅప్పారావు, సత్తెనపల్లి 7వవార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్‌కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో రక్తదానం చేస్తున్న చిరంజీవి అభిమానులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

చిరంజీవి జన్మదిన వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో శుక్రవారం జరిగాయి. స్థానిక నరసరావుపేట రోడ్డులోని సాయికృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సింగరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిరహించారు. హాస్పటల్ వైద్యులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ 50 మందికిపైగా వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసారు. అనంతరం పల్నాడు చిరంజీవి యువత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చిరంజీవి అభిమానులు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

జనసేన, అల్లుఅర్జున్, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా స్థానిక వెంకటేశ్వర థియేటర్స్‌లో కేక్‌కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, జనసేన పార్టీ నాయకులు మదిన్, వినోద్, లాలు, సారక్, శ్రీహరి, నరసింహ, రంగా, వెంకటేశ్, మణి, సాయి పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలోని ఏ విభాగం అధికారులైనా తమ వద్దకు సమస్యలతో వచ్చే ప్రజల్ని మళ్లీమళ్లీ తిప్పించుకోకుండా పనులు పూర్తిచేయాలని, అప్పుడే వారిపై పెట్టుకున్న నమ్మకానికి అర్థం ఉంటుందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రతి సమస్య అధికారులు, ఉద్యోగులు వీలైనంత వరకు స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపడం అవసరమన్నారు. వినుకొండ పట్టణం కొత్తపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు నేరుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. మున్సిపల్, రెవెన్యూ, తాగునీటి సహా వివిధ సమస్యలపై 48 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేగంగా స్పందించడం ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని అన్నారు.

ఆటిజం చిన్నారులకు కొత్త ఉపకరణాలు

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలోని ఆటిజం చిన్నారులకు రెండు నెలల్లో కొత్త పరికరాలు, ఉపకరణాలు అందిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లల విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోందని, వారికి కావాల్సిన అన్ని వసతులు, ఆర్థిక సహాయాలు కూడా లభించేలా చేస్తున్నామన్నారు. వినుకొండ లయోల ఇంగ్లీష్ మీడియం పాఠశాల (జీవాలయం)లో శుక్రవారం పాఠశాల విద్యా శాఖ- సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల విద్యార్థు లకు ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం ఉచిత ఉపకర ణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 85వేల మంది ఉన్న ఆటిజం విద్యార్థుల కోసం 2,282 మంది స్పెషల్ టీచర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఫిజియో థెరపిస్ట్‌లనూ నియమిస్తున్నామన్నారు. రాష్ట్రం మొత్తం మీద 125 ఆటిజం కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటిజం పిల్లలకు మంచి విద్యను అందించాలని 33 రకాల యాప్‌లు లోడ్ చేసిన ట్యాబ్‌లు ఉచితంగా ఇస్తున్నారని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి బాలాజీ గంగాధర్

కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరి

వ్యవసాయాధికారి బాలాజీ గంగాధర్

ప్రజాశక్తి - వెల్దుర్తి


మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ శుక్రవారం మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో ఎరువుల షాపుల తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులు తీసుకునేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు సూచించారు అనంతరం షాపు యజమానుల వద్ద బిల్లు పుస్తకాలను, ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

శిథిలావస్థకు చేరిన
జిఎం పల్లి సిమెంట్ రోడ్డు

నిత్యం ప్రమాదాలకు గురవుతున్న పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - తెనాలి

నియోజకవర్గంలో మేజర్ గ్రామపంచాయతీ కొలకలూరు లో సమస్యలు కూడా అధికమే. అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు వంటి సమస్యలు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్నవే. ముఖ్యంగా పంచాయతీ పరిధిలో ఉన్న శివారు ప్రాంతం గరువు మాలపల్లి (జిఎం పల్లి)లో దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇలా ఉన్నాయి. గ్రామ పంచాయితి పరిధిలోని గురువు మాలపల్లి లో దాదాపు 100 కుటుంబాలు ఉంటాయి. ఊరికి దూరంగా ఉండటంతో ఇక్కడి సమస్యలు అధికారులు, ప్రజా ప్రతినిధుల దఅష్టికి రావడం అంతంత మాత్రమే. ఇటీవల ఒక రోజంతా కొలకలూరు లోనే గడిపిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దఅష్టి కూడా ఈ ప్రాంతంపై పడలేదు. ఇక్కడ ప్రభుత్వపరంగా ఉన్నది ఎలిమెంటరీ పాఠశాల మాత్రమే.





దెబ్బతిన్న జిఎం పల్లి సిమెంట్ రోడ్డు, పాఠశాల ఎదురుగా ఉన్న క్వారీ

గత ప్రభుత్వం హయాంలో ఎస్సీ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాల (బిఎఫ్ఎస్) ఉన్నత పాఠశాలలో విలీనం కారణంగా మూతపడింది. ఫలితంగా ఎస్సీ కాలనీకి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గరువు మాలపల్లి లో ఉన్న ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలకు వెళుతున్నారు. ఎస్సీ కాలనీ నుంచి గరువుమాలపల్లికి వెళ్లేందుకు ఒకే ఒక సిమెంటు రోడ్డు ఉంది. ఆ ప్రాంత వాసులు వివిధ అవసరాల నిమిత్తం గ్రామంలోకి వచ్చి వెళ్లాలన్నా ఇదే ప్రధాన మార్గం. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఇదే నడక మార్గం. ప్రస్తుతం ఉన్న ఆ ఒక్క రోడ్డు శిథిలావస్థకు చేరింది. రోడ్డుకు ఆనుకుని పాఠశాల ఎదురుగా క్వారీ ఉండడంతో మట్టి కోసుకుపోయి సిమెంటు రోడ్డు విరిగిపోయింది. రోడ్డు పగిలిపోయి, పెద్ద గుంత ఏర్పడడంతో విద్యార్థులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు సరిలేని కారణంగా మార్జిన్ దిగే ప్రయత్నం చేస్తే విద్యార్థులు క్వారీలోకి జారిపోయే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డును శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలని, క్వారీ నుంచి ప్రమాదాలను నియంత్రించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్‌రావు

ఉచిత ట్యూషన్ సెంటర్లు ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్, విశ్వమానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామిరెడ్డితోట, పోస్టల్ కాలనిలో ఉచిత ట్యూషన్ సెంటర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వమానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్‌రావు మాట్లాడుతూ నాణ్యమైన చదువు అందరికీ అందుబాటులో వచ్చినప్పుడే దేశం అభివఅద్ధి అవుతుందని, అందుకోసమే ట్యూషన్ పాయింట్లు ఏర్పాటుకు మా సంఘం కృషి చేస్తున్నదని తెలిపారు. గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ ఈ ట్యూషన్ సెంటర్లలో విద్యార్థులకు చదువుతోపాటు మంచి విలువలు, అలవాట్లు, సామాజిక బాధ్యత నేర్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గుంటూరు నగరంలో ఆరుచోట్ల ట్యూషన్ సెంటర్ల నిర్వహణకు సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు కె.శ్రీనివాస రావు, టీచర్లు బ్రహ్మనందం, పవిత్ర పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వే వేగవంతం చేయండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

గ్రామీణ ప్రాంతాలలో ఆధునిక సాంకేతికతతో నిర్వహించే స్వామి త్వ సర్వే వేగవంతంగా పూర్తి చేసి ఇంటి యజమానికి ఓనర్ షిప్ కార్డులు అందజేయాలని తహశీల్దార్ ఐ.సునీత కోరారు .స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి యజమాని హక్కులను రికార్డు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ఈవోపీఆర్‌డి జవహర్‌లాల్, నెహ్రూ మండల సర్వేయర్ గోపాల్‌రావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంటుందని, తద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏఐ & డీఎస్ మరియు సీఎస్సీ-2 విభాగాల వాలంటీర్లు ఇంటింటికి తిరిగి చెత్తను డ్రైనేజీలు, రోడ్లపై వేయకుండా చెత్త రిక్షాలో వేసి ఇళ్ళను, వర్షపు నీటిని, మరుగు నీటిని పరిసరాలలో నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించినట్లు విభాగాధిపతి డాక్టర్ విఎస్ వి.ప్రభాకర్ తెలిపారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్యాధికారిణి డాక్టర్ కె.విజయలక్ష్మి చెప్పారు. రూరల్ గ్రామం కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పి.యం.ఎస్.యం.ఎ. కార్యక్ర మంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యతనివ్వాలని సిబ్బందిని ఆదేశించారు. రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నీరద 60మంది గర్భవతులకు సొంత నిధులతో పౌష్టికాహారం కిట్లను ఏర్పాటు చేయగా, డిఎంహెచ్‌వో పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెనాలి డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ ఇ అన్నపూర్ణ , జిల్లావ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎ శ్రావణ్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్ వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న డిఎంహెచ్‌ఓ

ముఖ్యమంత్రికి, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం గౌడలకు రెండు బార్లను, వైన్ షాపులో 10 శాతం షాపులను కేటాయించినందుకుగాను శుక్రవారం మంగళగిరి టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు గీత కార్మిక సంఘం అధ్యక్షులు రేఖ సుధాకర్ గౌడ్, కార్యదర్శి వాకా మంగారావు, నియోజవర్గ గౌడ్ సంగం అధ్యక్షులు వాక మాధవరావు, గౌడ్ సంఘం నాయకులు వై.అర్జున్ రావు, జి.రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు





మంగళగిరిలో అన్నదాం చేస్తున్న చిరంజీవి అభిమానులు, తాడేపల్లిలో కేక్ కట్‌చేస్తున్న చిరంజీవి అభిమానులు

ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ చిరంజీవి యువసేన అధ్యక్షులు వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాత మంగళగిరి శ్రీకృష్ణ చైతన్య వృద్ధాశ్రమంలో వీద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంపీ ఎంసీ ప్రధాన కార్యదర్శి బాణాల నాగేశ్వరరావు, బల్ల శ్రీనివాస్ నాయుడు, కోరినపాటి శ్రీనివాసరావు, బల్ల శ్రీనివాసరావు, కె.డేవిడ్, సి హెచ్.గంగాధర్ రావు, సువర్ణగంటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కొండలరావు ఆధ్వర్యంలో

జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో భావన నిర్మాణ కార్మికుల సమక్షంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. సందర్భంగా కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రముఖ సినీ హీరో, పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు శుక్రవారం ఉదయం తాడేపల్లి బైపాస్ రోడ్డు పూల మార్కెట్ (72వ షాప్) ప్రజా కాపునాడు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా కాపు నాడు రాష్ట్ర అధ్యక్షులు యర్రం శెట్టి అంజిబాబు, నాయకులు టంకసాల ఈశ్వర్ నాయుడు, పుల్లెపు భాస్కర్ రావు, టంకసాల ఈశ్వరనాయుడు, తాడికొండ నాగేశ్వరరావు,సారె పల్లి దుర్గారావు, పూడి రమణ, నక్కా నవీన్ రాజా, అడపా నరేష్, కె.సిరెడ్డి, మురళి, మొలబండి వెంకటేష్ పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

262వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 262 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్ మరియు తుపాకుల నాగేశ్వరావు, ఎన్.సుబ్బారావు ప్రారంభించారు. దీక్షలలో సాలి లాజర్ బాబు, పుష్పలీల, వేమురిబ్యా, దామవరపు సువర్ణ, డి.రమణమ్మ కూర్చున్నారు. ఈకార్యక్రమంలో వై.సాంబశివ రావు, యహెూషువ, షేక్ బాషా, ఇస్మాయిల్, ఖాసీం, బి.అంకయ్య, ఎం.ఆశీర్వాదం, బి.సూర్యప్రకాష్, ఇమాంబి, రమాదేవి, దుర్గాభవాని, శివకుమారి పాల్గొన్నారు.

కార్మిక వర్గ రాజ్య స్థాపనే లక్ష్యం

ప్రజాశక్తి- తాడేపల్లి



మాట్లాడుతున్న నాయకులు

కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా సిఐటియు పనిచేస్తుందని తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు చెప్పారు. సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ప్రకాష్ నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో కె.బాబురావు అధ్యక్షతన సిఐటియు పట్టణ కమిటీ సమావేశం జరిగింది. సిఐటియు దుర్గారావు మాట్లాడుతూ సిఐటియు నినాదం ఐక్యత పోరాటం అని చెప్పారు. సిఐటియు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయటమే కార్మిక వర్గం ముందున్న కర్తవ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారిన నాగేశ్వరరావు, వెంగమ్మ, రేణుక, కొండయ్య, శాస్త్రి, ఎస్.కె.జానీ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కెఎల్‌యు డైరెక్టర్ పిసిని సాయివిజయ్‌కు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

హైదరాబాద్‌లోని ఎన్ఇఒ కన్వెన్షన్, జన్వాడాలో ఇటీవల ఇకె ఉపదేశ మీడియా ఆధ్వర్యంలో జరిగిన రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డ్స్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) డైరెక్టర్ పిసిని సాయి విజయ్‌కి చేంజ్ మేకర్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ అవార్డు లభించి ంది. ఈ పురస్కారం ఆయన విద్యార్థుల కోసం నిరంతర కృషి, నిబద్ధత, వినూత్నమైన పద్ధతుల ద్వారా యువత జీవితానికి అవసరమైన నైపుణ్యాలను అందించడానికి చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా ప్రదానం చేశారు. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పి.ఎస్.వర్మ, ప్రొఫెసర్ వీసీలు డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



చెక్కులు అందజేస్తున్న నాయకులు

ఎం టి ఎం సి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన నలుగురు అనారోగ్య బాధితులకు శుక్రవారం వడ్డేశ్వరం గ్రామ టిడిపి నాయకులు సీఎం సహాయనిధి చెక్కులను బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. గ్రామానికి చెందిన వంగూరి షైనీ, మంచినీళ్ళ కళ్యాణి, షేక్ ఆస్మా, టి.సీతామహాలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు ఈ పూరి బాబు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జెసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

డెల్టాఎక్స్ కంపెనీ ప్రాంగణ ఎంపికలలో ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు ఇద్దరు రూ.7 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ కె.జగదీష్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం కళాశాల అధ్యాపకులు నియామకపత్రాలు అందజేసి అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ డెల్టాఎక్స్ ప్రాంగణ ఎంపికలో సి.ఎస్.ఎమ్ విభాగం నుండి కె.అజయ్ కుమార్, డేటా సైన్స్ విభాగం నుండి ఎన్.తేజ ఉద్యోగాలు సాధించారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

ఆస్తి పన్ను యజమాని పేరుతోనే ఉండాలి

ప్రజాశక్తి- గుంటూరు

ఆస్తి పన్ను యజమాని పేరుతోనే ఉండాలని, ఆవిధంగా లేని వారు నెలాఖరులోగా స్థానిక వార్డు సచివాలయంలో దరఖాస్తు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి కార్యక్రమంగా సెప్టెంబర్ 1 నుండి నక్షా (నేషనల్ జియోస్పెషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్) ప్రకారం రీ సర్వే జరుగుతుందని, సదరు సర్వే ప్రకారం ఆస్తిపన్ను కలిగిన వారికి ఓనర్ షిప్‌కార్డ్ జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే ఆటో మ్యూటేషన్ జరుగుతుందన్నారు. వివరాలకు స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి - గుంటూరు


విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల సెక్రటరీ బ్రహ్మం

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో బిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని ఆళ్ల స్వరాజ్యలక్ష్మి కౌండిన్య ఐఎఎస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కె.వి. బ్రహ్మం విద్యార్థినిని అభినందించారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలో స్పష్టమైన, ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, లక్ష్య చేదనలో ఎదురయ్యే స్థితిగతులను ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించి జీవితంలో స్థిరపడాలని అన్నారు. ఎన్ని సమస్యలు వచ్చినా ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని ఎప్పుడూ కోల్పోవద్దని చెప్పారు.

బస్సులో ఎమ్మెల్యే మాధవి ప్రయాణం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి



మహిళల శ్రేయస్సు, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అమలు స్థితిని తెలుసుకోవడానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శుక్రవారం గుంటూరులోని పల్నాడు బస్ స్టాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మహిళా ప్రయాణికులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముచ్చటిస్తూ ఈ పథకం ద్వారా మీకు కలుగుతున్న లాభాలు ఏమిటి? ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి?" అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సరావుపేటకు వెళ్ళే పల్లె వెలుగు బస్సులో స్వయంగా ఎక్కి, మహిళలతో పాటు కూర్చుని ప్రయాణించి, వారి అనుభవాలను తెలుసుకున్నారు. మహిళలకు ఆర్థిక భారం తగ్గిందని మాధవి తెలిపారు. భద్రతతో కూడిన ప్రయాణం చేయగలగడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యంగా తెలిపారు. ఇది కుటుంబానికి ఉపశమనం కలిగించడమే కాకుండా, మహిళల సాధికారతకు దోహదపడుతోందన్నారు.

విశ్వకర్మ పథకం అభ్యర్థులకు రుణాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - గుంటూరు



మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం ద్వారా శిక్షణ పొందిన చేతివృత్తుల అభ్యర్థులకు టూల్‌కిట్లు అందించడంతో పాటు అవసరమైనవారికి వ్యాపార సంస్థల ఏర్పాటుకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో ద్వారా అందించిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించాలన్నారు. జిల్లాలో ఎంఎస్‌ఎంఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్‌కు కేంద్రప్రభుత్వం అనుమతుల మంజూరు చేసినందువల్ల పనులు వేగవంతంచేసి వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు దేవాదాయశాఖను సమన్వయం చేసుకొని భూములను ఏపీఐఐసీసీకి బదలాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వ్యాపార సంస్థల విస్తరణకు అవసరమైన రుణసహాయం బ్యాంకుల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య, వ్యాపార వేత్తలకు నైపుణ్యాల పెంపుదలకు కేంద్రప్రభుత్వం మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నిర్వహించే ఆర్‌ఎఎంపీ వర్క్ షాప్ లకు నిర్దేశించిన స్థాయిలో వ్యాపార సంస్థలు ప్రతినిధులు పాల్గొనేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎంఎస్‌ఎంఈలకు వివిధ ప్రోత్సహాకాలకు సంబంధించి 24 క్లైయిమ్‌లకు రూ.1,37,39, 826లు మంజూరు చేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదం తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఎ.జయలక్ష్మీ, ఉప సంచాలకులు మధుసూదనరావు, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ మనోరమా, ఏపీఎస్పీసీ సీనియర్ బ్రాంచీ మేనేజరు పి.వెంకయ్య, జిల్లా భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీంద్రబాబు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ టి.వి.విజయలక్ష్మి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రముఖ విద్యావేత్త శివరామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి- తాడేపల్లి


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఇంద్రాణి

ప్రముఖ విద్యావేత్త శివ రామ్ (మంచి రెడ్డి శివరామిరెడ్డి)ను అందరూ (విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల) ఆదర్శంగా తీసుకోవాలని అరవిందా హై స్కూల్స్ ప్రిన్సిపల్ బి.ఇంద్రాణి పిలుపునిచ్చారు. శుక్రవారం కుంచనపల్లి అరవింద స్కూల్లో మాస్టర్ శివ రామ్ విద్య అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రవిశంకర్ అధ్యక్షత వహించారు. ఇంద్రనీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పఅహ కలిగి ఉండాలని ఎప్పుడూ ఆకాంక్షించేవారు అని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. పుస్తకాలు బట్టి చదువులు కాకుండా, చుట్టూ జరుగుతున్న పరిణామాలను గమనించడం ద్వారా చదువులు బాగా రాణించగలరని సూచించారు. తెలియని విషయాలు తెలుసుకోవాలని కోరికతో పాటు, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని కోరారు. సమాజంలో నేర్చుకోవడంలో అగ్రభాగాన్ని ఉండాలని చెప్పారు. అందరితో కలిసి పోవడం శివ రామ్ మాస్టర్ గొప్పతనం అని వెల్లడించారు. తాను చనిపోయిన శరీరాన్ని మెడికల్ కాలేజీకి పరీక్షల కోసం ఇచ్చిన ధన్యజీవిని కొని ఆడారు. తన కళ్ళు చూపులేని మరొకరికి ఈ ప్రపంచాన్ని చూపించటానికి ఉపయోగించటానికి ముందుకొచ్చిన ఆయన ఆదర్శం కొనసాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనురాధ, పిఈటి మాస్టర్ జె.శ్రీనివాసరావు ,.ఉపాధ్యాయులు బి. కొండ నాయక్, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి గాదె సుబ్బారెడ్డి, బాలురు, బాలికలు పాఠశాల సెక్రటరీ ఐ, ఆదర్శ్, చైత్ర తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

ప్రజాశక్తి - గుంటూరు


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఉపాధి నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి గుంటూరు నగర ఆటో డ్రైవర్ యూనియన్ (సిఐటియు) నాయకులు కోరారు. యూనియన్ నాయకులు శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.శివాజీ మాట్లాడుతూ ఆటోడ్రైవర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆదుకోవటానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. పట్టణాలు, మండల కేంద్రాల్లో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరారు. ఓలా, ఊబర్ నడుపుతున్న యాప్‌ల వల్ల డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఏటిఎస్ ఆటోమేటిక్ ట్రాక్లను ప్రైవేటు వారికి కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఇవ్వటం వలన డ్రైవర్స్ అనేక ఇబ్బందులు గురువుతున్నారన్నారు. కావున ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బి.లక్ష్మణరావు, గౌరవాధ్యక్షులు ఎస్.కె.మస్తాన్‌వలి, సిఐటియు తూర్పు, పశ్చిమ కమిటీల ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మార్కెట్‌లో అసౌకర్యాలపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి


పర్యటిస్తున్న ఎమ్మెల్యే

స్థానిక పివికె నాయుడు కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే గళ్లా మాధవి శుక్రవారం సందర్శించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. వర్తకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు చెప్పగా ఈఈ, ఎస్‌ఈలను పిలిపించి ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరం క్రితం తన పర్యటన సమయంలో కూడా సమస్యలు అదే స్థాయిలో ఉన్నాయని, చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేదని అన్నారు. మహిళల కోసం కనీసం మరుగుదొడ్లు కూడా పూర్తి చేయలేదని, సత్వరం ఆ పనులు చేయాలని ఆదేశించారు.

పరిశోధనలతో ప్రపంచ స్థాయి అవకాశాలు

ప్రజాశక్తి - గుంటూరు



మాట్లాడుతున్న డాక్టర్ సుబ్బారావు

కొత్త ఆవిష్కరణలు, ఉపగ్రహ ప్రాజెక్టులు, పరిశోధనలు ఇవన్నీ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలను అందిస్తాయని హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు పావులూరి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని టీమ్ సీవోఈ స్పేస్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, డీన్ ప్రమోషన్స్ అండ్ కొలాబరేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ స్పేస్‌డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశం అంతరిక్ష పరిశోధన రంగంలో సాధించిన విజయాలను స్మరించుకోవడమే కాకుండా, భవిష్యత్ తరం శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిచ్చే రోజు జాతీయ అంతరిక్ష దినోత్సవమని చెప్పారు. 2023 ఆగస్టు 23న చంద్రయాన్-3 మిషన్‌ల్యాండర్ విక్రం చంద్రుడి ఉపరితలాన్ని తాకిన చారిత్రక సందర్భాన్ని గుర్తుగా చేసుకుంటూ, ఈరోజును అధికారికంగా జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నారని వెల్లడించారు. 1969లో డాక్టర్ విక్రం సారాభాయ్ దర్శనంతో స్థాపించబడిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధారణ రాకెట్ ప్రయోగాలతో మొదలైన తన ప్రయాణాన్ని నేడు ప్రపంచంలో అగ్రగామి అంతరిక్ష సంస్థలలో ఒకటిగా నిలబెట్టుకుందన్నారు. అంతరిక్షం అంటే కేవలం గ్రహాలపై పరిశోధన కాదని, అంతరిక్ష సాంకేతికత నేరుగా ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతోందన్నారు. పంటల ఉత్పత్తి అంచనాలు, నీటి వనరుల విశ్లేషణ, భూసార నాణ్యతా అధ్యయనాల్లో ఉపగ్రహ డేటా రైతులకు దోహదం చేస్తోందన్నారు. తుఫానులు, వరదలు, కరువు వంటి ప్రకఅతి విపత్తులను ముందుగానే గుర్తించి, మానవ నష్టాన్ని తగ్గించడంలో ఉపగ్రహాల సమాచారమూ కీలకమని తెలియజేసారు. ఈ సందర్భంగా వర్సిటీలో ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ (ఏపీఎస్‌ఏ)ని ఏర్పాటు చేసారు. అకాడమీకి నూతన అధ్యక్షుడిగా డాక్టర్ పావులూరి సుబ్బారావు ఎంపికయ్యారు. 2025 డిసెంబర్ మొదటి వారంలో అమరావతిలో తొలి ఏపీ స్పేస్‌టెక్ సమ్మిట్ నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీహరికోటలోని మాజీ సైంటిస్ట్ డాక్టర్ వి.శేషగిరిరావు మాట్లాడుతూ దూర ప్రాంతాలకూ టెలివిజన్, మొబైల్ సర్వీసులు, ఇంటర్నెట్ అందించడంలో అంతరిక్ష సాంకేతికత వంతెనలా పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ.వీ.మరళీకఅష్ణ, ఏఎస్‌టీసీ సెక్రటరీ సీ.ఎల్.నరసింహారావు, విట్ ప్రొఫెసర్ ఈ.శ్రీనివాస రెడ్డి, విజ్ఞాన్స్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విభాగాధిపతులు, అద్యాపకులు పాల్గన్నారు.